నాలో నేను నీలో నేను నువ్వంటే నేనురా
నాతో నేను నీతో నేను నేనంటే నేనురా
ఎంత ఎంత నచ్చేస్తున్నావో ఏమని చెప్పను
ఎంత ఎంత ముద్దోస్తున్నావో ఎంత ఎంత అల్లేస్తున్నావో
నువ్విలా నాలో నుంచి నన్నే మొత్తంగా తీసేశావు

చల్లగాలి చక్కిలిగింతల్లో నువ్వే
చందమామ వెన్నెల కాంతుల్లో నువ్వే నువ్వే
రంగు రంగు కుంచెల గీతల్లో నువ్వే
రాగమైన పెదవుల అంచుల్లో నువ్వే నువ్వే
అటు ఇటు ఎక్కడో నువ్వెటు నిలచినా
మనసుకు పక్కనే నిన్నిలా చూడనా
నీదే ధ్యాసలో ననునే మరచినా
సంతోషంగా సర్లే అనుకోనా ఎన్నాళ్ళైనా

కలలకెన్ని రంగులు పూసింది నువ్వే
వయసుకెన్ని మెలికలు నేర్పింది నువ్వే నువ్వే
నిన్న లేని సందడి తెచ్చింది నువ్వే
నన్ను నాకు కొత్తగా చూపింది నువ్వే నువ్వే
మనసుకు నీ కల అలవాటై ఇలా వదలదే ఓ క్షణం
ఊపిరే తీయగా నా నలువైపులా తియ్యని పిలుపులా
మై మరిపించే మెరపుల సంగీతం నీ నవ్వే

www.telugulyrics.org